# GOVERNMENT DEGREE COLLEGE, RAMANNAPET

# YADADRI BHUVANAGIRI

We have conducted following workshops/webinars in the academic year 2020-2021.

| Year | Name of the workshop/ seminar/ conference | Number of Participants | Date From – To |
|---|---|---|---|
| 2020-2021 | Impact of Covid-19 on migrant labourers of india | 120 | 10.05.2020 to 10.05.2020 |
| 2020-2021 | Awareness on corona virus variants in india | 140 | 03.05.2020 to 03.05.2020 |
| 2020-2021 | Basic and advanced tools for digital learning in higher education | 150 | 19.07.2020 to 25.07.2020 |

## శాస్త్రీయ ఆలోచనలతోనే కరోనా నివారించాలి

- ప్రముఖ సైన్స్ రచయిత, శాస్త్రవేత్త ప్రొఫెసర్ దేవరాజు మహారాజు

**నవతెలంగాణ– రామన్నపేట**

అతి భయానకంగా ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న కరోనా వైరస్‌కు వ్యాక్సిన్ కనుగొనేందుకు శాస్త్ర వేత్తలు పరిశోధనాలయాల్లో అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారని, అందాకా శాస్త్రీయ ఆలోచనలతోనే వ్యక్తిగత పరిశుభ్రతను భౌతిక దూరాన్ని పాటిస్తూ ఎవళ్లను వాళ్లు కాపాడుకోవడమే ప్రజలందరి ప్రస్తుతం కర్తవ్యమని సుప్రసిద్ధ సైన్సు రచయిత, జీవశాస్త్రవేత్త ప్రొఫెసర్ దేవరాజు మహారాజు అన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని సైన్సు విభాగాల ఆధ్వర్యంలో 'కోవిడ్'19– ప్రజారోగ్య పరిరక్షణకు శాస్త్రీయ మార్గాలు' అనే అంశం పై ఆన్‌లైన్ రాష్ట్ర స్థాయి వెబినార్‌లో ఆయన మహారాజు మాట్లాడారు. విశ్వాసాల యుగాలను దాటుకొని విజ్ఞాన యుగంలోకి మానవ సమాజం పరిణతి చెందిందన్నారు. కరోనా వైరస్ నుండి ప్రజలను బాబాలు, స్వాములు కాపాడలేరని, ప్రజల పేదరికాన్ని అవిద్యను ఆసరాగా చేసుకొని మతపరమైన విశ్వాసాలకు ఆజ్యం పోస్తూ సన్యాసులు, మతపెద్దలు, పీఠాధిపతులు తప్పుడు విషయాలను బోధిస్తున్నారన్నారు. హిందూ, ముస్లిం, క్రైస్తవం ఏ మతానికి చెందిన విశ్వాసాల్లో కరోనా వ్యాధికి పరిష్కారం లేదన్నారు. సైన్సు చెప్పే నివారణా మార్గాలనే పాటించాలన్నారు. కరోనా వైరస్ ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకంగా తీవ్రతను కనబరుస్తుందన్నారు. ఇందుకు ప్రజలకు అవగాహన కల్పించడంలో ప్రతి ఉపాధ్యాయుడు తన స్థాయిలో తన వంతుగా కృషిచేయాలన్నారు. ఆన్‌లైన్ గోష్ఠికి విశిష్ట కి విచ్చేసిన ప్రపంచ ఉపాధ్యాయ సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఎం.వి.గోనారెడ్డి



మాట్లాడుతూ ప్రజలు తమ ఆరోగ్య పరిరక్షణకు ఆధునిక వైద్యశాస్త్రం, విజ్ఞానశాస్త్రం చెపుతున్న మార్గాలను అనుసరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అంధవిశ్వాసాలకు మూఢాచారాలకు తలొగ్గరాదని సూచించారు. కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ బెల్లి యాదయ్య అధ్యక్షత వహించి గా, సంధాన కర్తగా వెబినార్ కన్వీనర్ అకడమిక్ కోఆర్డినే టర్ డా. యాదగిరి వ్యవహ రించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విశ్వవిద్యాలయం ఆచార్యులు డా.పున్నయ్య, కూకట్ పల్లి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.అలివేలుమంగమ్మ, చండూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.నరసింహ, రంగశాయిపేట డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, వరంగల్ పింగిళి డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు డా. అలివేలు, ములుగు డిగ్రీ కళాశాల సహాయాచార్యులు మహేందర్, బేగంపేట డిగ్రీ కళాశాల మానసిక శాస్త్ర ఆచార్యులు డా.శ్రీనివాస చారి, నల్లగొండ ఎన్ జి కళాశాల వ్యాయామ సహాయాచార్యులు మల్లేశ్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ ఇందిర, వెబినార్ కోకన్వీనర్లు డా.శ్రీదేవి, మధు, బాలనరసింహ, లైబ్రేరియన్ డా.రవికుమార్, కళాశాల సిబ్బంది మక్లా, శ్రీకాంత్, రమాదేవి, పీర్ సాహెబ్, అనిత, కాంతయ్య శైలజ, డా.బ్రహ్మం, దినేశ్, నాగరాజు, రాజశేఖర్, రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాలనుంచి ప్రధానాచార్యులు, అధ్యాపకులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ Mon, 11 May 2020 https://epaper.navatelangana.com/c/51776126

**Webinar on Awareness on corona virus variants in India**

# GOVERNMENT DEGREE COLLEGE, RAMANNAPET

# YADADRI BHUVANAGIRI

## శాస్త్రీయ ఆలోచనలతోనే కరోనా నివారించాలి

### ప్రొఫెసర్ దేవరాజు మహారాజు


### పాపులర్ సైన్సు రచయిత శాస్త్రవేత్త



రామన్నపేట, మేజర్‌న్యూస్ : అతి భయానకంగా ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న కరోనా వైరస్‌కు వ్యాక్సిన్ కనుగొనేందుకు శాస్త్ర వేత్తలు పరిశోధనాలయాల్లో అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారని, అప్పటివరకు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను భౌతిక దూరాన్ని పాటిస్తూ ఎవరిని వారు కాపాడుకోవడమే ప్రజలందరి ప్రస్తుతం కర్తవ్యమని సుప్రసిద్ధ సైన్స్ రచయిత, జీవశాస్త్రవేత్త ప్రొఫెసర్ దేవరాజు మహారాజు అన్నారు. ఆదివారం కోవిడ్'19–ప్రజారోగ్య పరిరక్షణకు శాస్త్రీయ మార్గాలు' అనే అంశం పై రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో జరిగిన ఆన్లైన్ రాష్ట్ర స్థాయి వెబినార్‌లో ప్రొఫెసర్‌దేవరాజు మహారాజు ప్రసంగించారు. విశ్వాసాల యుగాలను దాటుకొని విజ్ఞాన యుగంలోకి మానవ సమాజం పరిణతి చెందిందని,కరోనా వైరస్ నుండి ప్రజలను బాబాలు స్వాములు కాపాడలేరని, ఆయన అన్నారు.ప్రజల పేదరికాన్ని అవిద్యను ఆసరాగా చేసుకొని మతపరమైన విశ్వాసాలకు ఆజ్యం పోస్తూ సన్యాసులు మతపెద్దలు పీఠాధిపతులు తప్పుడు విషయాలను బోధిస్తున్నారని, హిందూ ముస్లిం క్రైస్తవం ఏ మతానికి చెందిన విశ్వాసాల్లో కరోనా వైరస్ వ్యాధికి పరిష్కారం లేదని, సైన్స్ చెప్పే నివారణా మార్గాలనే పాటించాలని,కరోనా క్రిమి ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకంగా తీవ్రతను కనబరుస్తుందని,ఇందుకు ప్రజలకు అవగాహన కల్పించడంలో ప్రతి ఉపాధ్యాయుడు తన వంతుగా కృషిచేయాలని. ప్రొఫెసర్. దేవరాజు మహారాజు అన్నారు. ఆన్లైన్ గోష్ఠికి విశిష్ట అతిథిగా విచ్చేసిన. ప్రపంచ ఉపాధ్యాయ సమాఖ్య ప్రధాన కార్యదర్శి. ఎం.వి.గోనారెడ్డి మాట్లాడుతూ. ప్రజలు తమ ఆరోగ్య పరిరక్షణకు ఆధునిక వైద్యశాస్త్రం, విజ్ఞానశాస్త్రం చెపుతున్న మార్గాలను


# GOVERNMENT DEGREE COLLEGE, RAMANNAPET

# YADADRI BHUVANAGIRI



# GOVERNMENT DEGREE COLLEGE, RAMANNAPET

# YADADRI BHUVANAGIRI



# GOVERNMENT DEGREE COLLEGE, RAMANNAPET

# YADADRI BHUVANAGIRI

## వలస కార్మికులను బిచ్చగాళ్లుగా మార్చిన ప్రపంచీకరణ

- **ఆర్థిక విశ్లేషకులు, మీడియా నిపుణులు ప్రొఫెసర్ దేవభక్తుని పాపారావు**

నవతెలంగాణ రామన్నపేట

దేశ అభివృద్ధిలో భాగస్వాములైన వలస కార్మికులు కోవిడ్-19 లాక్ డౌన్‌తో పనుల్లేక, నిర్వాసితులుగా మారిన కూలీలు దేశవ్యాప్తంగా బిచ్చమెత్తుకుంటున్నారని, ఇందుకు అసంబద్ధ ప్రంచీకరణ సంస్కరణలే కారణమని ప్రముఖ ఆర్థికవిశ్లేషకులు, మీడియా నిపుణులు ప్రొఫెసర్ దేవభక్తుని పాపారావు విమర్శించారు. మేడే ఉత్సవాల్లో భాగంగా ఆదివారం 'వలస కార్మికులు-సమస్యలు' అనే అంశం పై స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని మానవీయ శాస్త్రాల విభాగం ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి చర్చాగోష్ఠిలో ఆయన ప్రసంగించారు. పెట్టుబడిదారుల వత్తిడితో గత ప్రభుత్వాలు నగరీకరణ పట్ల నిశ్చిత పక్షపాతంతో వ్యవహరించడం మూలంగా వ్యవసాయం ఘోరంగా దెబ్బతిన్నాయన్నారు. ఫలితంగా నగరాల్లో వలస కార్మికులు భారీ మొత్తంలో పెరిగారని, కరోనా వల్ల ఇప్పుడు తిరోగమన వలసతో లక్షలాదిమంది దినసరి నిరుపేద కూలీలు అటు పట్టణాలకు ఇటు పల్లెలకు కాకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ



వ్యవసాయాన్ని అభివృద్ధి చేసి లాభసాటి వృత్తిగా మార్చడమే ప్రభుత్వాలు చూపాల్సిన పరిష్కారమన్నారు. ఆన్‌లైన్ గోష్ఠిని ప్రారంభించిన మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యం.యాదగిరి మాట్లాడుతూ తమ నివాసాలకు తరలిపోతున్న వలసకూలీలకు 'వన్ నేషన్-వన్ రేషన్' కింద పౌర సరఫరాల శాఖ ద్వారా సరుకులు ఇచ్చిన పక్షంలో వస్తులను, మరణాలను ఆపగలుగుతామన్నారు. వలస కార్మికులను ఆదుకోవడంలో ఎవరికి వారు బాధ్యతగా స్పందించాలని కోరారు. కళాశాల ప్రధానాచార్యులు డా. బెల్లి యాదయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంధాన కర్తగా ఐక్యూఏసి కోఆర్డినేటర్ వి. ఇందిర, తెలంగాణ విశ్వవిద్యాలయం ఆచార్యులు డా.పున్నయ్య, ప్రపంచ ఉపాధ్యాయ సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఎం.వి.గోనారెడ్డి, డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, ఆలేరు ప్రిన్సిపాల్ డా.సత్యనారాయణ, చండూరు ప్రిన్సిపాల్ డా.నరసింహ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, అకడమిక్ కోఆర్డినేటర్ డా.యాదగిరి, లైబ్రేరియన్ డా.రవికుమార్, రమాదేవి, పీర్ సాహెబ్, శ్రీకాంత్, మక్లా, మధు, బాలనరసింహ, అనిత, కాంతయ్య శైలజ, దినేశ్, నాగరాజు, రాజశేఖర్, ములుగు, సిద్ధిపేట, రంగారెడ్డి, మెదక్, ఖమ్మం, వరంగల్, మేడ్చల్, నల్లగొండ, సూర్యాపేట, నిజామాబాద్, గద్వాల, నాగర్ కర్నూల్, కరీంనగర్, రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాలనుంచి ప్రధానాచార్యులు, అధ్యాపకులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ Mon, 04 May 2020
https://epaper.navatelangana.com/c/51559895

**Webinar on Impact of Covid-19 on migrant labourers of India**

# GOVERNMENT DEGREE COLLEGE, RAMANNAPET

# YADADRI BHUVANAGIRI

## డిజిటల్ విజ్ఞానంతో బోధనను మెరుగుపరచుకోవాలి

### ప్రొఫెసర్ ఎం.యాదగిరి రిజిస్ట్రార్ మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం



రామన్నపేట, మేజర్‌న్యూస్ : కరోనా విపత్తు నుండి విద్యా రంగాన్ని పరిరక్షించడానికి బోధనలో అధ్యాపకులకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఎంతో ఉపయోగపడగలదని, ఆన్లైన్ విధానంలో మరింత మెరుగ్గా అన్ని సబ్జెక్టుల తరగతులను నిర్వహించడానికిప్రతి ఉపాధ్యాయుడు తన వంతుగా నైపుణ్యాలను పెంపొందించు కోవాలని. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య ఎం.యాదగిరి అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిన్న రాత్రి ముగిసిన అంతర్జాతీయ అధ్యాపనాభివృద్ధి కార్యక్రమం బేసిక్ అండ్ అడ్వాన్స్ టూల్స్ ఫర్ డిజిటల్ లెర్నింగ్ ఇన్ హయ్యర్ ఎడ్యుకేషన్(ఎఫ్‌డిపి)వారం రోజుల వెబినార్‌కు ముఖ్యఅతిథిగా హాజరై ప్రొఫెసర్ ఎం.యాదగిరి మాట్లాడారు. ఉన్నత విద్య లో వస్తున్న మార్పులకు అనుగుణంగా డిగ్రీ కళాశాలల అధ్యాపకులు పరిణతిచెందినప్పుడే ఉత్తమ విద్యను అందించగలుగుతామని, ఇందుకు అనుగుణంగా రాష్ట్రంలోనే మొదటిసారిగా విబిట్ సాంకేతిక నిపుణుల బృందం సౌజన్యంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట అంతర్జాతీయ వెబినార్‌ను నిర్వహించి అధ్యాపకులకు ఉచిత శిక్షణ ఇవ్వడం అభినందనీయమని ప్రొఫెసర్ ఎం.యాదగిరి కొనియాడారు. కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేసిన హైదరాబాద్ సిటి కాలేజి ప్రధానాచార్యులు. డాక్టర్.పి. విజయలక్ష్మి మాట్లాడుతూ. కొత్త విషయాలను నేర్చుకోవడం ద్వారా బోధనను వేగవంతం సృజనవంతం చేసుకోవచ్చునని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట నిర్వహించిన వారం రోజుల సాంకేతిక శిక్షణ తనతో పాటు ప్రపంచవ్యాప్తంగా పాల్గొన్న అధ్యాపకులందరికీ ఎంతో ప్రయోజనం చేకూర్చిందని అన్నారు. ఈ ఆన్లైన్ జూమ్ వెబినార్ ముగింపు సభకు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు.డాక్టర్.వెల్లి యాదయ్య అధ్యక్షత వహించగా, జంతు శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్.వద్రె శ్రీదేవి కన్వీనర్‌గా వ్యవహరించారు. కార్యక్రమంలో విబిట్ ప్రొఫెసర్ కె.శామ్యూల్ జాన్ నన్.కెన్యా దేశపు ఆచార్యులు డాక్టర్.ఎస్ రుకుమియా కాంగరో, కోఆర్డినేటర్ డాక్టర్ జి.వి.ఎస్ సంతోష్, ఇంద్రప్రస్థ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్. శ్రీమతి. రీతూ సింగ్,విబిట్ సిబ్బంది,ఆలేరు ప్రిన్సిపాల్. డాక్టర్.సత్యనారాయణతో పాటు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్. శ్రీనివాస్ రెడ్డి, లైబ్రేరియన్ డాక్టర్. రవికుమార్, అధ్యాపకులు. పీర్ సాహెబ్, ముక్తా, కాంతయ్య, శైలజ, దినేష్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు, వివిధ రాష్ట్రాల నుంచి ప్రధానాచార్యులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

**Webinar on Basic and advanced tools for digital learning in higher education**